# పాశం

— శ్రీసుభా

పెళ్ళి అయిన తర్వాత – అప్పగింతల వేడుకలో తల్లీతండ్రీ కన్నీరు మున్నీరయి తనని – భర్త, అత్త మామల చేతుల్లో పెడుతూంటే రాధకి కన్నీరు ఆగలేదు. దుఃఖం ముంచుకొచ్చి తల్లిగుండెల్లో తల దాచుకుంది. ఇరవై మూడేళ్లు పెంచి పెద్దచేసిన వ్యక్తిని ఓ కొత్త ఇంటికి కాదు – ఓ కొత్త లోకంలోకి శాశ్వత ప్రతినిధిగా పంపాలంటే ఎవరికైనా సరే పేగు పగుళ్లు వేస్తుందేమో?? కాలేజికి వెడితే – బజారుకువెడితే తను తిరిగి ఇంటికి వచ్చేంటత వరకూ గుమ్మం దగ్గరే తచ్చాడే తల్లీ, వీధి మొగవరకు పదిసార్లు తచ్చాడే తండ్రీ, ఆ రోజు ఆశ్చర్యంగా కన్పించారు. అనుకున్నప్పడల్లా కన్పించరని – ఆలోచనల్లోనే తల్లిదండ్రుల్ని, చెల్లాయినీ చూసుకోవల్సి వుంటుందనే నిజం రాధకు తెలిసొచ్చింది. దాంతో గుండె రాయిగా మారినట్టూ అన్పించింది!!

"మీరు ఉత్తరం వ్రాస్తే చాలు – మీ అమ్మాయిని వెంటవే పంపిస్తాను... మీరు బెంగ పెట్టుకోవద్దు మామగారూ.." సూర్యం అన్నాడు.

లక్ష్మి కూతురు రాధని దగ్గరగా తీసుకుని తల నిమిరింది.. నీవు రాసింది... తన పమిట కొంగుతో కన్నీళ్లు తుడుస్తూ "తప్ప ఏడవ కూడదు" అంటూనే, తను దుఃఖాన్ని అదిమి పెట్టుకుంటూ, కన్నీళ్లకు అడ్డుకట్ట వేసుకోబోతూ ఓడిపోయింది!!

"మీరు బాధ పడొద్దు" వియ్యపురాలు అంది.

"దాన్ని మీ చేతుల్లో పెడుతున్నాను. ఇక తల్లిని నేను కాదు... మీరు... నాయనా దాన్ని ప్రేమగా చూసుకో. ..చాలు.." అంటూ ఇద్దరికీ చెప్పింది. లక్ష్మి.

"మీ అమ్మాయి మెళ్లో మూడు ముళ్ళు వేసి కూడా తీసుకు పోతున్నానని కోపంతో – నన్ను తన కొంగుకు ముడి వేసుకోవద్దని చెప్పండి చాలు" అన్నాడు సూర్యం నవ్వుతూ.

రాధ పుట్టి పెరిగిన ఇంటి నుంచి – భర్త అనే సూర్యంతో గుమ్మం దాటి వెళ్లిపోయింది... లక్ష్మి గుమ్మం దగ్గర ఆటోలు – దృష్టికి దూరంగా జరి గేటంత వరకూ చూసి – వెవక్కివచ్చింది. ఆమెకు తలవంచుకుని సోఫాలో దిగాలుగా కూర్చున్న భర్త రాజారావు కన్పించారు. దూరంగా సోఫాలో ఎర్రబడ్డ కళ్లతో, చేతులు కలుపుకుని వున్న చిన్నకూతురు



కన్పించింది. లక్ష్మి పడగ్గదిల్లోకి, వంటింట్లోకి వెళ్లింది.. తిరిగి హాల్లోకి వచ్చింది. కాసేపు అక్కడే వున్న చాప మీద కూలబడింది.

"అక్క మళ్ళీ ఎప్పుడు వస్తుంది అమ్మా?"

లక్ష్మి మాట్లాడలేదు.. అయితే భర్త మొహంలోకి ఓ సారి చూసింది.

"బావ – అక్కని మనింటికి పంపుతాడా నాన్నా... లేకపోతే..."

"తప్పు.. అలా మాట్లాడకూడదు... బావ మంచి వాడమ్మా..." అని లక్ష్మి భర్త మొహంలోకి చూడబోయి తల వంచుకుంది.

అయితే రాజారావు – భార్య మొహంలోకి చూశాడు...

ఆ తర్వాత చిన్న కూతురి వైపు – ఆపైన చుట్టూ వున్న నాలుగు గోడల వైపు చూడసాగాడు. బెంగపడిన ఆయన మనసులో అప్పుడు, సప్త సముద్రాల ఆటుపోటుల ఉమ్మడిగా రేగుతున్నాయి.

"వచ్చే నెలలో సంక్రాంతి పండుగ వుంది... రాధక్క అప్పుడు వస్తుంది" అన్నాడు నెమ్మదిగా – రాజారావు.

◐ ◐ ◐

సంక్రాంతి పండుగకు అల్లుణ్ణీ, కూతుర్నీ, వియ్యాలవారిని పిలవడానికి రాజారావు బయలుదేరాడు. ఆయనలో చిన్నపాటి సంతోషం వుంది. మరి కొంచెం ఆదుర్దా వుంది. తెలియని ఆవేదనా వుంది... ఆరవై రోజుల నాడు చూసిన కూతురు రాధ పదేపదే గుర్తుకు వస్తోంది. ఇరవై ఏళ్ల పైబడి – సుమారు ఎనిమిది వేల రోజులు కళ్ల ముందు తిర్గిగిన బిడ్డ – ఒక్కసారిగా కలలో మనిషిగా మారిపోయింది... రైలుకన్నా వేగంగా వెడుతూ మనసు కూతుర్ని దర్శిస్తున్నా – తృప్తి కలగడంలేదు.. కాయలు కాచిన కళ్లు పువ్వులుగా మారి వికసించాలని ఆరాట పడుతున్నాయి.

○○

న్యూజెర్సీ కళాసమితి, 'ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక' సంయుక్తంగా నిర్వహించిన 97 కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ.

○○

"నమస్కారం బావగారూ..."

రాజారావు వులిక్కిపడి పక్కకి చూశాడు. బావమరిది రామం చేతులు కలిపాడు.

"నేను రామాన్ని... చాలా ఏళ్లయి చూసిన మూలంగా గుర్తు పట్టలేక పోయారేమో? నేనూ మిమ్మల్ని పోల్చుకోలేక పోయాను. మా అక్కా, పిల్లలూ అంతా క్షేమమేనా? ఎంతవరకు ప్రయాణం" రామం గుక్క తిప్పు కోకుండా అడిగాడు.

"రాధనీ, అల్లుణ్ణీ పండక్కి పిలవడానికి హైదరాబాద్ వెడుతున్నాను..."

'ఏమిటీ... రాధకి పెళ్లి అయ్యిందా? ఎప్పుడు!"

"రెండు నెలలయ్యింది... పనుల హడావిడిలో మీ ఊరు వచ్చి మిమ్మల్ని పిలవలేక పోయాను. శుభలేఖ పంపాను. మీ అక్క, మీరందరూ వస్తారని ఎదురు చూసింది..."

రామం రాజారావు కళ్లలోకి చూస్తూ అన్నాడు.. "మాకయితే ఏ శుభలేఖా అందలేదు... బహుశా మేం పెళ్ళికి ఎక్కడ వచ్చిపోతామోనని – అది కాస్తా మరో ఊరో, మరొకరి ఇంటికో వెళ్ళి వుంటుంది.."

"అయితే ఎక్కడో పొరపాటు జరిగి వుండాలి... క్షమించు"

"ఇందులో ——నానికి ఏముంది బావగారూ... మీరే మమ్మల్ని క్షమించాలి... అందుకోసమే మేం ఇరవై ఐదేళ్ళు ఎదురుచూసి, ఎదురుచూసి మనసులు రాయి చేసుకున్నాం... మీరు పరోక్షంగా మాకు మంచి శిక్షవేశారు.. కానీ... కట్టుకున్న భార్యను..." రామం ఆగిపోయాడు.

"ఇప్పుడు... ఇక్కడ అవన్నీ ఎందుకులే...

రామం చిన్నగా నవ్వాడు.. ఆ బాధలో నిరాశ వుంది. నిస్పృహ వుంది.

"గాయపడ్డ వాళ్లకు తప్ప గాయం చేసిన వాడికి నొప్పి ఎలా వుంటుందో తెలియదంటారు.

రాజారావు ఏం మాట్లాడలేదు.

"మీ భవిష్యత్తును, తల్లిదండ్రులతో మీ అనుబంధాన్ని కకావికలం చేసింది మా అక్కనీ మేం అని మీ అభిప్రాయం" ఇవన్నీ ఎందుకు రామం.

రామం నవ్వేసి అన్నాడు. "బహుశా వాళ్ల అమ్మలా రాధ ప్రేమ వివాహం చేసుకుని వుండదు... అవునా బావగారు?

"మీ అల్లుడు కట్నం తీసుకున్నాడా? లేక ఆదర్శవాదా పోనీలెండి... అతనెలాంటి వాడయినా దాన్ని ప్రేమగా చూసుకుంటే చాలు... అత్తగారినీ, మామగారినీ, మరదల్నీ అవమానించే వాడు కాకపోతే చాలు.."

ఇంతలో రైలు ఖమ్మం స్టేషన్‌లో ఆగింది.

"నేను వెడుతున్నాను బావగారూ... మీకు గుర్తుంటే రాధకు నా ఆశీర్వాదాలు అందచేయండి... నా యడ్రసు ఇదిగో– దీన్ని నా మేనకోడలుకు యివ్వండి. ఇప్పుడది స్వతంత్రురాలు కాబట్టి – తప్పకుండా నాకు ఉత్తరం వ్రాస్తుంది. నాకా నమ్మకం వుంది. అక్కని అడిగానని చెప్పండి." అంటూ రామం రైలు దిగాడు.

రాజారావు – రామం రైలు దిగినా తల వంచుకునే కూర్చున్నాడు, చాలా సేపు!!

◐ ◐ ◐

సూర్యం గుమ్మంలోనే ఎదురువెళ్ళి మామగారికి ఆహ్వానం పలికాడు. వియ్యంకుడు మర్యాదగా పలకరిస్తే, వియ్యపురాలు గౌరవ సూచనగా నమస్కారం చేసింది. రాధ తండ్రి గొంతుకు గుర్తుపట్టి ఆప్యాయంగా వచ్చి ఆయన కాళ్లకు నమస్కరించి పక్కన కూర్చుంది. తల్లీ, చెల్లెలు గురించి అడిగింది. రాజారావు ఒకటికి పదిసార్లు కూతురి వైపు చూసీ చూడనట్టు చూశాడు. ఆమె కళ్లల్లో వెల్లివిరిసే ఆనందాన్ని గుర్తించాలని ఆతృతపడ్డాడు. తల మీద చేయివేసి నిమరాలనీ, చేయి పుచ్చుకుని దాన్ని గుండెలకు హత్తుకుంటే కూతురు తాలూకు స్పర్శ ఆమె సుఖఃదుఃఖాల వైనం చెబుతుందనీ కూడా ఆశపడ్డాడు.

"మిమ్మల్ని సంక్రాంతి పండగకు పిలవడానికి



## రాజనాల ఇకలేరు

దాదాపు 750 తెలుగు, తమిళ చిత్రాలలో ప్రతి నాయకునిగా నటించి విలన్ పాత్రకు భాష్యం చెప్పిన రాజనాల కాళేశ్వర రావు (కల్లయ్య) గురువారం సాయంత్రం చెన్నయ్ లోని ఒక ప్రైవేటు నర్శింగ్ హోమ్‌లో కన్నుమూశారు. 'ప్రతిజ్ఞ' చిత్రంలో కథానాయకుడిగా రంగప్రవేశం చేసిన రాజనాల కాంతారావుతో పలు జానపద చిత్రాలలో నటించారు. 'గురువును మించిన శిష్యుడు' లాంటి అనేక చిత్రాలలో ఆయన నటన నభూతో నభవిష్యత్. జానపద బ్రహ్మ బి. విఠలాచార్య చిత్రాలలో ఎన్.టి..రామారావు, కాంతారావులకు ప్రతి నాయకుడిగా దీటుగా నటించి అశేషాంధ్ర సినీ ప్రేక్షకుల మెప్పు పొందిన రాజనాల విలక్షణ విలన్. రంగస్థల నటునిగా వెలుగు వెలుగుతూ సినీరంగంలో కాలుమోపి తన అద్భుత నటనా వైదుష్యంతో అతి కొద్ది కాలంలోనే అగ్రనిర్మాతలు నిర్మించిన చిత్రాలలో స్థానం సంపాదించిన రాజనాల జీవితంలో పేరు ప్రతిష్ఠలు తప్ప తనకంటూ ఆస్తిని ఏమీ మిగుల్చుకోలేక చరమాంకంలో కష్టాలు పడ్డారు. జానపద చిత్రాలలో కత్తి తిప్పుతూ హీరోలతో తలపడే రాజనాల పలికే డైలాగులు కూడా కత్తిలాగానే వుండేవి. ఆయన డైలాగ్ మాడ్యులేషన్ గొప్పగా వుంటుంది. భౌతికంగా మన మధ్య లేకున్నా కదిలే బొమ్మల్లో మెదులుతూ చిరకాలం మన స్మృతిపథంలో నిలిచి పోతారు రాజనాల.

వచ్చాను. మీరందరూ నాలుగు రోజులు ముందు గానే మాఊరు రావాలి..."అన్నాడు వియ్యంకుడి వైపుచూసి.

"చాలా సంతోషం–కానీ మా అమ్మాయికి కూడా ఇదే పెళ్లయిన మొదటి సంవత్సరం... మాకు కుదరదు కదా... అబ్బాయీ, కోడలు వస్తారు..."

అప్పుడే సూర్యం బట్టలు వేసుకుని హాల్లోకి వచ్చాడు. "నాకు ఆఫీసు టైం అయ్యింది.. మీరూ నాన్నగారూ కాలక్షేపం చేయండి" అంటూ బయటకు వెళ్లిపోయాడు...రాజారావు స్నానం చేసి వియ్యంకుడితో కాసేపు మాట్లాడాడు. రాజారావు భోజనం అయిన తర్వాత రాధ గదిలోకి వెళ్లాడు. రాధ పనులు పూర్తి చేసుకుని వచ్చింది.

"నేను ఈ రాత్రి బండికే వెడదామనుకుంటున్నాను. అతనొక వేళ పండగ నాటికి వస్తానంటే నువ్వు ఓ వారం ముందు రా...అమ్మా చెల్లాయి.. చెప్పమన్నారు."

రాధ తలవంచుకుని అంది, "పండక్కి మనింటికి రావడం నాకు వీలు కాకపోవచ్చు నాన్నా...ఆఫీసులో పనుల హడావిడి వుంది నాకూ, ఆయనకు కూడా." రాజారావు మొదట ఆశ్చర్యపోయాడు. ఆ పైన బేలగా నవ్వి, "మొదటి పండక్కి పుట్టింటికి రావనన్నా...ఏం అత్తయ్య తిట్టిందనా?" అనునయంగా అడిగాడు. రాధ కాదని తల ఊపింది.

"చెప్పు..అతనేమన్నా అలిగాడా – స్కూటర్ యివ్వలేదని.."

"సూర్యం అలాంటివాడు కాదు..."

"మరి?"

"మనింట్లో అడుగుపెట్టిన ఆడదాన్ని – ఆ తర్వాత పుట్టింటి గడప తొక్కనీయకపోవడం జరిగింది కదా నాన్నా?"

"అదేమిటి?"

"నాన్నా...అమ్మకు పుట్టిల్లు కరువయ్యింది.. అది నీకూ తెలుసు...అమ్మకు దక్కని ఆనందం–ఆమె కడుపున పుట్టిన నాకెందుకు దక్కాలి?"

రాజారావు చిత్తరువే అయ్యాడు.

"నువ్వే ప్రేమించి–అమ్మను భార్యగా చేసుకున్నావ్.. నీ తల్లిదండ్రుల్ని అవసరం అయితే ఎదిరిస్తాననీ అన్నావు.. కానీ పెళ్లయిన వెంటనే తాతయ్యకు బామ్మకు భయపడి వాళ్లు చెప్పినట్టులా అమ్మను ఆడించావు. అమ్మకు తాళి కట్టావు కాబట్టి, ఉద్ధరించావు కాబట్టి ఆమె ఏ విషయంలో నీకు ఎదురు చెప్పకూడదు. ఆమెకు ఆశలు వుండరాదు...ఆమె తన కన్నీరు తనే తుడుచుకోవాలి తప్ప–మరెవరి అండా ఆమెకు వుండకూడదు...ఇది జరగలేదా.. ఇది నిజంకాదా, నాన్నా.."

"అది కాదమ్మ.. మీ తాతయ్య అమ్మమ్మా నన్ను అవమానించారు..."

"ఇవన్నీ అబద్దాలు నాన్నా... తాతయ్య కట్నం యివ్వలేదని నీకు తెలును. ఇటు అమ్మకావాలి.. మీ తండ్రి నీకు పుచ్చులు బిగించడంతో నాళ్లను కాదనలేక అమ్మ మీద తాతయ్య మీదా, పరోక్షంగా విరుచుకు పడ్డావు... చిన్నప్పుడు యివన్నీ మాకు అర్థం కాలేదు.. నువ్వు 'లా'కి భయపడి అమ్మను పెళ్లి చేసుకున్నావ్... 'లా'కి దొరక్కుండానే సంసారం చేశావు. నీ మూలంగా అమ్మని చాటుగా తాతయ్యా బామ్మా ఎంతగా అవమానించారో నీకు తెలియదా?

"అది కాదమ్మా?"

"ఏ భార్యా భర్త తనని నెత్తికెక్కించాలని కోరుకోదు. ప్రేమిస్తే చాలు అని అనుకుంటుంది. నువ్వు అమ్మని భయ పెట్టావు. ముప్పై ఏళ్ళుగా ఆమె తన పుట్టింటి గడప తొక్కకుండా చేశావ్? నిజం కాదా?"

"లేదమ్మా... అది కావాలని చేయలేదు... తప్పు నాది... నిజమే..."


"ఇంటా బయటా భార్యని అవమానించి, లోకువ చేసే భర్తలుంటారని మొదటిసారి నిన్ను చూసిన తర్వాతే నాకు తెలిసింది – నాన్నా! నువ్వు పిరికివాడివి... పిరికివాడు ప్రేమించడు... క్రోధ పడ్డం మాత్రమే చేస్తాడు.. నీ తండ్రి ఆస్తి కోసం, ఆయన్ని సంతోష పెట్టడం కోసం అమ్మను... ఇంతచేటు అణగదొక్కడం "ఏం న్యాయం నాన్నా?"

రాజారావు మాట్లాడలేదు.

"నువ్వు స్త్రీనే కాదు. స్త్రీ శక్తినే తక్కువ అంచనా వేశావు.. అందుకే చెబుతున్నాను... నేను ఈ పండక్కి కాదూ, ఏ నాడూ మనింటి గుమ్మం తొక్కను... మా తాతయ్య పడ్డ క్షోభ, మా అమ్మమ్మ పడ్డ నిందలూ నాటి నుప్పైనా ఎలాంటిలో నీకు తెలిసి రావాలి... ఏ ఆడదయినా మగవాడయినా తను ఎదుగుతూ తన పక్క వాళ్ల ఆత్మానందానికి దోహదపడాలి! మనిషికి ప్రేమించడానికి చాలా గట్స్ వుండాలి నాన్నా! కాపురం చేయడానికి మాత్రం నేర్పు వుంటే చాలు..."

రాజారావు తలవంచుకున్నాడు. రాధ తండ్రి వైపు చూసింది. ఆమెలో ఆవేశం తగ్గింది... ఆవేదన పుట్టింది... చటుక్కున కన్నీళ్ళు ఉబికాయి కళ్లల్లో...

"క్షమించండి న్నానా... నేను మిమ్మల్ని ఇన్ని మాటలు అనవల్సి వచ్చింది.. కారణం మీ తప్పు మీరు తెలుసుకుంటారని... ఇప్పటికైనా అమ్మను ప్రేమించండి! అమ్మను సుఖపెట్టండి.. మనస్పూర్తిగా! నేను ఆఫీసుకు వెడుతున్నాను... సూర్యం దగ్గర ఈ విషయాలేవీ ఎత్తద్దు... ఎందుకంటే అతనికి మీ గురించి అంతా చెప్పాను. సూర్యం అర్థం చేసుకున్నాడు... అతను నన్ను ప్రేమిస్తాడు... తల్లిదండ్రుల్ని సేవిస్తాడు... అంతేగానీ ప్రేమనీ – నేల బారుస్థాయికి దిగజార్చడు... మీరు మారారని అమ్మ ఉత్తరం వ్రాసిన రోజునే – నేను మన గుమ్మం తొక్కుతాను... వుంటాను".





"నాకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది!"
"ఇంటర్వ్యూలో ఏమడిగారేమిటి?"
"ఏమి అడగలేదు. ఇంటర్వ్యూకి నిద్రలో వెళ్లానంతే....."
– బి


## రూ. 2,50,000/-ల విలువగల బహుమతులు గెలుపొందండి

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

ప్రత్యేక బహుమతి:
హీరోహండా మోటార్ సైకిల్ (లేదా) చేతక్ స్కూటర్ (లేదా) కలర్ టి.వి.

| | | |
|---|---|---|
| 8 | 13 | 6 |
| 7 | 9 | 11 |
| 12 | 5 | 10 |

కన్సోలేషన్ బహుమతులు:
మ్యూచువల్ బెనిఫిట్ పథకము ప్రకారం కెమేరా, టూ-ఇన్-వన్, ట్రాన్సిస్టర్, శారీస్, రిస్ట్‌వాచ్.
పై సూచించిన నమూనాలో వలె కాంపిటీషన్ పోస్టుకార్డ్/ఎన్వెలప్/ఇన్‌లాండ్‌పై 9 ఖాళీ గడులను గీయండి. 7 నుంచి 15 వరకు గల అంకెలను ఉపయోగిస్తూ నిలువుగా, అడ్డముగా, ఏటవాలుగా ఎటుకూడినా మొత్తం 33 రావాలి.
ఒక అంకెను ఒక్కసారి మాత్రమే ఉపయోగించాలి. మీ ఎంట్రీలను 10 రోజులలోగా ఆర్డినరీ మెయిల్ ద్వారా పంపండి. ముందుగా చేరిన 10 ఎంట్రీలకు టైటాన్ వాచ్ గోల్డెన్ చైన్ బహూకరించబడును.

**SANDEEP TRADERS (AJSVP)**
POST BOX No: 14, NEW DELHI-110 008